# కోరిక A

## బొమ్మిడి అచ్చారావు

''నామీద నీకస్సలు ప్రేమలేదు'' అన్నాడు బుంగమూతి పెట్టి అరవింద్.

''అదేంటి ఒకేసారి అంత అభాండం వేస్తున్నావు?''

నవ్వుతూ చూసింది అర్చన.

''కాకపోతే ఏంటీ? నేనెంత దగ్గరగా వస్తే నువ్వంత దూరంగా జరుగుతున్నావు. అంటే నువ్వు నన్నింకా పరాయివాడిగా చూస్తున్నట్టేకదా! నిజం గా నామీద ప్రేముంటే అలా దూరం చేస్తావా?'' అరవింద్ స్వరంలో నిష్ఠూరం స్పష్టంగా ధ్వనించింది.

''దగ్గరగా జరిగితే నువ్వేం చేస్తావో నాకు తెలుసు. అప్పుడే రెండుసార్లు అనుభవమయిం ది కదా. తటాలున రెండు చేతుల్లోకి నా ముఖాన్ని తీసుకుని ఊపిరాడకుండా నా పెదాల్ని...'' అర్చన మాట పూర్తి చేయకముందే సిగ్గు నోరు నొక్కేసింది.

''ఓస్! ముద్దే సింగారమా? జస్ట్ ఓ ముద్దు నిన్నడిగితే ఎలాగూ ఇవ్వవని నేనే చనువుగా తీసుకున్నాను. కాబోయే భార్యాభర్తలం. కాస్త ఎడ్వాన్స్ అయితే తప్పా?''

''పెళ్లి తర్వాత తప్పుకానివెన్నో పెళ్లికి ముందు చేస్తే తప్పు కాదా మరి!''

''ఇది తప్పు అని చెప్పిన వాళ్లందరూ ఆ తప్పు చేయబట్టేకదా అది తప్పు అని చెప్పగలిగారు? తప్పులెన్ను వారు తమ తప్పులెరుగరు, ముద్దు పెట్టుకోగ తప్పుకాదు.''

''ఓహో వేమనగారి పద్యానికి పేరడీయా?''

''పేరడీ అక్కర్లేదు. ఆయన పద్యాలే గొప్ప పేరడీల్లాగా అనిపిస్తాయి నాకు. సమాజానికి చురకల్లా తగుల్తాయి ఆయన పద్యాలు. నిత్యసత్యాలు, అనునిత్యం మనకెదురయ్యే అక్షరలక్షలు చేసే అమృత గుళికల్లాంటి జీవితసత్యాలు!''

''అంతటితో ఆగుతారా? నీక్కూడా కవిత్వం పొంగి పొరలిపోతోంది.''

''కవిత్వంతోపాటు నా రక్తం కూడా వేడివేడిగా పొంగి పొర్లుతోంది ఒంట్లో. దాన్ని చల్లబరచి స్వాంతన చేకూర్చే నెచ్చెలి పక్కనే వుండి కూడా ఏం లాభం? నా మాటలకు స్పందిస్తేనే కదా, అందాలనందించేది!''

''అలాంటి ఆశలేం పెట్టుకోకు. ఆశించి నిరాశను మిగుల్చుకునేకన్నా ఆశించకపోవడం మేలుకదా! హాయిగా, సుఖంగా నిద్ర పడ్తుంది'' నవ్వింది అర్చన.

''నన్నాట పట్టిస్తున్నావన్నమాట! వలపెరుగక జీవించి నశించుటకన్నా వలచి విలపించుట మేలన్న కవి మాటను మననం చేసుకుంటూ హాయిగా విరహంతో తేలిపోమంటావు. అంతేనా?'' చిరుకోపంతో అన్నాడు అరవింద్.



''ఎందుకంత నిష్ఠూరంగా మాట్లాడతావు? మన ఇలా రహస్యంగా కలుసుకునే ఖర్మ ఏమిటి? మీ పెద్దవాళ్ళతో మన సంగతి చెప్పెం మా నాన్నగారితో వచ్చి మాట్లాడమను. పెద్దలు ఒప్పుకుంటే హాయిగా అన త్యం, అనుక్షణం నీ సన్నిధిలో, నీ కనుసన్నల్లో నీకత్యంత సమీపంలో వుంటాను కదా''

''అదిగో నువ్విలా మూతి ముడుచుకుంటే నాక లా వుంటుంది. ఓకే. నీకు దగ్గరగా జరగాలి అంతేకదా. సరే... జరిగాను. ఏం చె కూడదు మరి!'' అన్నది అర్చన సమీపంగా వచ్చి. అరవింద్ అమాంతం ఆమె సందిట బంధించాడు. అతని వెచ్చటి ఊపిరి ఆమె ముఖాన్ని అగ్నిజ్వాలల సోకింది. ఆమె ముఖాన్ని ముద్దు

లతో ముంచెత్తివేసాడు. ఆమె శరీరం మీద అత చేతులు ఎక్కడో స్పర్శించేసరికి అర్చన అతన్ని అమాంతం వెనక్కు తోసేసింది.

ఊహించని ఆమె చర్యకు అదిరిపడి వెనక్కుపడ్డ అరవింద్. ఆ వెంటనే కోపంగా లేచి నిల్చున్నాడు.

''అరవింద్. సారీ! నాకేదోలా అనిపించి తోసేసా... కోపమొచ్చిందా?'' జాలిగా అడిగింది అర్చన.

''రాదా మరి? నేను నీ కళ్లకు రాక్షసుడిలా, దుర్మార్గుడిలా కనిపిస్తున్నానన్న మాట. అందుకేగా నన్ను పురుగును విదిల్చినట్టు విదిలించావు?'' కంఠంలో తీవ్రత ధ్వనించింది.

''సారీ అన్నానుగా. నేను ఎందుకో మానసికంగా అందుకు ఇష్టపడలేకపోతున్నాను. పైగా ఇప్పటికే చాలా ఆలస్యమయింది. మా వాళ్లకు అనుమానం వస్తుంది నేనింకా ఇక్కడే వుంటే. మళ్లీ కలుద్దాం...వెళ్తొస్తా'' అంటూ పెద్ద పెద్ద అంగలు వేస్తూ వెళ్లిపోయింది అర్చన.

అరవింద్ కొద్దిక్షణాలు ఆమె వెళ్లినవైపే చూస్తూ వుండిపోయాడు.



## సాన్నిహిత్యం తగ్గకూడదు!

సెక్స్ ఆరోగ్యానికి కూడా మంచిదని ఓ పక్క నిపుణులు చెబుతూంటే, మరో పక్క దంపతుల మధ్య దూరం పెరిగి పోతుందని సర్వేలు చెబుతున్నాయి. భార్యాభర్తల మధ్య శృంగారపరమైన సాన్నిహిత్యం తగ్గడానికి కారణాలేమిటో ఆ సర్వేలో కొన్నింటిని వివరించింది.

★ కెరీర్ మీద, డబ్బు సంపాదన మీద 'ఇంట్రెస్ట్' పెరగడం వల్ల, ఎక్కువ సమయాన్ని పురుషులు కెరీర్ మీదే కేంద్రీకరిస్తున్నారు.

★ చిన్న చిన్న కలహాలు 'బెడ్‌రూమ్'లో సర్దుకుపోరానంతగా తయారవ్వడం.

★ ఉమ్మడి కుటుంబాల వల్ల ప్రయివసీ లేకపోవడం వల్ల.

★ దంపతుల మధ్య 'ఇగో' ప్రోబ్లమ్స్ తలెత్తడం వల్ల.

★ సెక్స్ కేవలం పెళ్ళయిన కొత్తలోనే అని ఫీలవ్వడం వల్ల.

★ పిల్లలు పెద్దవుతున్నారు. ఇప్పుడేం సరసం అని ఆలోచించడం వల్ల.

★ సెక్స్ ఆయుష్షుకు, ఆరోగ్యానికి మంచిదని తెలుసుకోకపోవడం వల్ల.

ఇవికాక, యింకా బోల్డు సమస్యలు, కారణాల వల్ల దంపతుల మధ్య శృంగార సాన్నిహిత్యం తగ్గిపోతుందని ఆ సర్వే చెప్పింది!

–విరాజి

★★★

''ఏమిటే అలా మూడీగా వున్నావు? ఏమయిం నీకు?'' అడిగింది నిర్మల.

''ఏంలేదే, అయినా ఎలా వున్నాను?'' మాట మార్చబోయింది అర్చన.

''ఏయ్! నీ సంగతి నాకు తెలియదా? అరవింద్‌తో ఏదయినా గొడవపడ్డావా? ప్రేయసీ ప్రియుల మధ్య చిన్న చిన్న కీచులాటలు మామూలే! అప్పుడే ప్రేమ పాకాన పడేది!'' అన్నది చిన్నగా నవ్వుతూ నిర్మల.

''కీచులాట కాదే. గాలివాన. ఇంకా చెప్పాలంటే చిన్నసైజు తుఫాను. అరవింద్ నాతో మరీ చనువుగా ప్రవర్తించబోయాడు. నేను వారించాను. అతను కోపగించాడు. అతనలా నావైపు కోపంగా చూస్తుంటే నేను భరించలేకపోయాను.''

''చనువుగా అంటే... బాగా దగ్గరగా కూర్చున్నాడా? నిన్ను ముద్దు పెట్టుకున్నాడా? అసలే నీకు ఇటువంటివి నచ్చవుకదా?'' నవ్వింది నిర్మల.

''ముద్దు పెట్టుకోవటంతో సరిపెడితే బావుణ్ణు. ఇంకా ముందుకు పోవడానికి ప్రయత్నించాడు. అందుకే అతన్ని నెట్టివేసాను బలంగా. దానితో అబ్బాయిగారికి బాగా కోపమొచ్చింది. ఏమే నేను చేసిన పని తప్పంటావా?'' అర్చన జాలిగా అడిగింది.

''తప్పన్నవాళ్ళ చెంప ఛెళ్ళుమనిపించాలి. పెళ్లికి ముందే ఇలాంటి పిచ్చివేషాలు వేస్తే నేనైతే అతని ముఖం కూడా మళ్ళీ చూడను. నువ్వేమిటో ఇంకా జాలి పడుతున్నావతనిమీద. నిజమైన ప్రేమ తుచ్ఛమైన కామాన్ని కోరదు. ఇప్పటికైనా అర్థమైందా అతనికి నీమీదున్నది ప్రేమ కాదు, కోరిక.''

''నిమ్మీ అలా అనెయ్యకే...''

''ఇంకా చాలా మంచి మాటలు వాడుతున్నాను. అతనికి చాలా మంచి విశేషణాలు వాడవచ్చు. అతనితో పెళ్లి ప్రస్తావన తెమ్మని చెప్పానుకదా. ఏమన్నాడు?''

''పెళ్లి విషయం అడిగితే దాటవేస్తున్నాడు. పెద్దవాళ్లతో మాట్లడమన్నాను. ఆ మాటకు బదులివ్వకుండా నామీద దాడి చేయబోయాడు. అతన్ని నేనెంతగా ప్రేమించానో నీకు తెలుసు. అందుకే అతను చిన్నబుచ్చుకుంటే భరించలేకపోతున్నాను.''

''అదేనే ఆడపిల్లల వీక్‌నెస్. దాన్ని సొమ్ము చేసుకోవాలని చూస్తాడు మగాడు. అతను అవకాశవాది. నువ్వు కావాలి. నీ సుఖం కావాలిగాని పెళ్లి మాటెత్తితే ఉలకడు పలకడు. దీన్నిబట్టి అర్థం కావడంలేదా నీకు? అతను పెళ్లికోసం కాదు నిన్ను ప్రేమించింది...''

''మరి...?'' అదురుబాటుతో చూసింది అర్చన.

''నిన్ను వల్లో వేసుకుని నీతో సరదాలు తీర్చుకుని ఆనక ముఖం చాటేస్తాడు. అందుకే నిన్ను ప్రేమించినట్టు నటిస్తున్నాడు.''

''నో... నువ్వు చెప్పేది నిజం కాదు. అరవింద్ అలాంటి మోసగాడు కాదు'' అర్చన ఆవేశంగా అంది.

''ఆల్‌రైట్. అతను ఎలాంటివాడో చిన్న ప్రయోగం చేద్దాం. సరేనా?'' నిర్మల అనునయంగా అన్నది.

''ఏమిటది?'' నిస్సహాయంగా చూసింది అర్చన.

నిర్మలకు జాలేసింది.

''మన సుహాసిని, నర్మద, మాధురి, నువ్వు దూరంగా వుండి చూస్తుండండి. మీరు రోజూ కలుసుకునే పబ్లిక్ గార్డెన్స్‌లోనే నేను అరవింద్‌ని కలసి మాట్లాడతాను. క్రోటన్స్ వెనుక దాగి వుండి వినండి. ఏం జరుగుతుందో చూద్దాం'' అన్నది.

అర్చన అయిష్టంగానే తలూపింది.

★★★

''అర్చన కోసం ఎదురు చూస్తున్నట్టున్నారే!'' అన్నది నిర్మల.

అరవింద్ చివ్వున తల తిప్పి చూసాడు.

"మీరా?" అన్నాడు ఆశ్చర్యంగా.

"అవును. నా పేరు నిర్మల."

"అర్చన చెప్పింది. మిమ్మల్ని ఓసారి అర్చనతో సాను."

"మీరు చాలా హేండ్సమ్‌గా వుంటారు" అన్న ర్మల అతని వంక ఆరాధనగా చూస్తూ.

అరవింద్ కళ్లు మెరిసాయి.

"నిజంగానా?" అన్నాడు తనవంక తనే ప్రేమ చూసుకుంటూ.

"అవును. అర్చన మీ విలువ గుర్తించలేదు. అ కే మీరిద్దరూ ఇన్నాళ్ళుగా ప్రేమించుకుంటూ కనీసం సినిమాకో, సైట్ సీయింగ్ వెళ్ళలేకపోయారు. షేమ్!"

"నేను రమ్మని ఆహ్వానించేవాడ్ని. కానీ ఆమే అ టికీ ఆంక్షలు పెట్టేది. కనీసం నాకు దగ్గరగా కూచోటానిక్కూడా అంగీకరించేది కా కనీసం అడుగుదూరం మెయిన్‌టెయిన్ చేసేది. అందుకే చిరాకొచ్చేది."

"ఇప్పుడు దాని కోసమేగా ఎదురు చూస్తున్నార " అతని కళ్లల్లోకి పరీక్షగా చూస్తూ అన్నది నిర్మల.

"ఛ...ఛ అలాంటి సుద్దపప్పు గురించి ఎదురు డడం కూడానా? వేస్ట్!" అన్నాడు అరవింద్.

"నిన్నటివరకూ ఇదేచోట దానికోసం మీరు ఎద తెన్నులు చూడలేదా? గంటల తరబడి కబుర్లు చెప్పుకునేవారే! ఇప్పుడేమిటి? మా మారుస్తున్నారు?" ఆశ్చర్యంగా అడిగింది నిర్మల.

గతుక్కుమన్నట్టు చూసాడామెవంక అరవింద్.

"కానీ ప్రేమించుకునేవాళ్ళు గిరిగీసుకుని, నను ముట్టుకోకు, నేను నిన్ను ముట్టుకోను అంటే ఎలా? ఒకరి కోరికను మరొకరు న్నించాలి. ఒకరి సరదాలు మరొకరు తీర్చాలి. ఎలాగూ పెళ్లి చేసుకునేందుకు యించుకున్నాక అరమరికలెందుకు?" అన్నది క్రీగంట అతన్ని చూస్తూ నిర్మల.

"వెల్‌సెడ్ నిర్మలా. యూ ఆర్ ఆల్ రైట్. నీది లా విశాలహృదయం" ప్రశంసించాడు అరవింద్. "నీలాంటి అమ్మాయి కోసమే న్నాళ్ళుగా ఎదురు చూస్తున్నాను."

"దేనికి?" అడిగింది నిర్మల.

"ప్రేమించడానికి?" చెప్పాడు అరవింద్.

"అరె, అర్చనతో ప్రేమ పెళ్లిదాకా వచ్చింది. ఇప్పుడు మళ్లీ ఇదేమిటి?" ఆశ్చర్యంగా అడిగింది నిర్మల.

"నువ్వే చెప్పావుకదా, ప్రేమికులు ఒకరి కోరికను మరొకరు మన్నించాలని, ఒకరి సరదాలు మరొకరు తీర్చాలని. అర్చన నుంచి ఎలాంటి ప్రతిస్పందనలేదు. నేను దగ్గరయ్యేకొద్దీ దూరం చేస్తోంది. అందుకే ఆమెతో తెగతెంపులు చేసుకున్నాను. నిర్మలా! నేనంటే నీకిష్టమేనా?" అడిగాడు అరవింద్.

"కానీ...అర్చనకు అన్యాయం చేయలేను" అన్నది నిర్మల.

"ఇందులో అన్యాయం చేసేదేముంది? మనిద్దరం ఒకరినొకరు ఇష్టపడుతుండగా అర్చనెవరు అడ్డు రావడానికి?" నిర్మలకు సమీపంగా వచ్చి ఆమె కళ్లల్లోకి చూశాడు అరవింద్.

సరిగ్గా అప్పుడే అర్చన వచ్చి ఎదురుగా నిలబడింది. ఆమెను చూడగానే నిర్ఘాంత పోయాడు అరవింద్.

"నువ్వా?" అన్నాడు అప్రయత్నంగా.

"అవును. నేనే. నువ్వు ప్రేమించినట్టు నటిస్తున్నావని, నీక్కావలసింది నా మనసు కాదు, శరీరమని నేను కల్లో కూడా అనుమానించలేదు. నేను అదృష్టవంతురాల్ని కాబట్టి నీవల్ల మోసపోకముందే కళ్ళు తెరిచాను" అన్నది తీవ్రస్వరంతో అర్చన.

ఇంతలో అకస్మాత్తుగా అరవింద్ రెండు చెంపలు ఛెళ్ళు ఛెళ్ళున చరిచి "వదులు రాస్కెల్! నీకెంత ధైర్యంరా నా చెయ్యి పట్టుకోవడానికి!" అంటూ అరిచింది నిర్మల.

అంతవరకూ చాటుగా అర్చనతోపాటు వింటున్న సుహాసిని, నర్మద, మాధురి కాలి చెప్పులతో ఫటఫటమంటూ అరవింద్ ముఖాన చెప్పుదెబ్బలు కురిపించారు.

జనం పోగయ్యారు.

"చూడండి వీడు మా మీద పడి అల్లరి చేస్తున్నాడు" నిర్మల ఫిర్యాదు చేసింది.

అంతే! కొన్ని జతల చేతులు అతన్ని నేలమీదకు తోసేసి పిడిగుద్దులతో సన్మానం చేసాయి. తన్నిన చోట తన్నకుండా తన్ని దేహశుద్ధి చేసారు.

"వీడ్నిలా కాదు, పోలీస్‌స్టేషన్‌లో అప్పగిద్దాం" అన్నారెవరో.

అరవింద్‌ని పైకి లేపి తోసుకుంటూ గార్డెన్స్ బయటకు లాక్కుపోయారు జనం.

నిర్మల విజయగర్వంతో చూసింది అర్చన వంక. ★

## పిల్లల చిలుకపలుకుల్లో బోలెడన్ని అర్థాలు

బోసినవ్వులు చిందిస్తూ- 'ఊ !' - 'ఊంగా' అంటూ పిల్లలు మాట్లాడుతుంటే నిజంగా ముచ్చటేస్తుంది. ఈ మాటల్లోనే భాషకు సంబంధించిన తొలి ధ్వనులు ఉంటాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

టెక్సాస్‌కు చెందిన సైకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ పీటర్ మెక్‌నీలగే మాటల్లో చెప్పాలంటే-తేలిగ్గా నోరు కదపటం, చురుగ్గా నాలిక కదలిక-భాష పుట్టుకకు మొదటి రూపం. అప్పట్నుంచే పిల్లలు తమదైన భావ వ్యక్తీకరణకు ప్రయత్నిస్తారంట. 1950లో- నోయ్ చోయ్‌స్కీ-పేర్కొన్న పిల్లల మాట తీరంతా వారసత్వ సంపదగా వచ్చేది అన్న అభిప్రాయాన్ని ఈయన కాదంటున్నారు.

మెక్‌నీలగే ఇలా చెబుతున్నారు. "పెదవులు తెరచుకోవటం-నాలిక కదలటం అనేది పిల్లల్లో సహజంగా ఏర్పడే పరిణామం. ఆదిమానవులు ఇలా సంజ్ఞల ద్వారా భావాలను పంచుకున్నారు. రానురా పరిణామ క్రమంలో-మాటలనేవి పుట్టా భాష, భావం, అంతర్లీనంగా అభిప్రా యాలు వ్యక్తీకరించటం అనేవి వచ్చా . ఏమాత్రం కష్టపడకుండ స్పాంటేనియస్‌గా ఇది జరిగిపోతుంది మన పాత తరాలవారు ఇదంతా నిజం ఎంజాయ్ చేసుంటారు" అంట .

చ స్కీ దీనికి భిన్నంగా ఆలోచించారు.

చ స్కీ దీనికి భిన్నంగా ఆలోచించారు.

షకు సంబంధించిన జీన్స్ ఆది మానవ ల్లో మొగ్గతొడిగాయి. మనిషిని జంతు నుంచి వేరు చేసే ప్రధానమైన ప్రక్రి మాట్లాడగలగటమే. క్రమంగా కొత్త జీన్స్ వచ్చి మెదడులో చేరటంతో భాష రూపాంతరం చెందింది. కొత్త 'సింటాక్స్'- ఏర్పడింది" అని ఆయన చెప్పుకొచ్చారు.

భాష-భావ వ్యక్తీకరణలో మానవుల పరిణామక్రమాన్ని మెక్‌నీలగే చెబుతూ-జీన్స్ వచ్చి చేరటం అనేది నిజం కాదని వివరించారు.

మెక్‌నీలగే-తన సహచరుడు-యూనివర్సిటీ ప్రొఫెసర్ బార్బరా డేవిస్‌తో కలిసి-ఏడు నుంచి 12 నెలల వయసున్న ఆర్గురు పిల్లలను పరిశీలించారు. 12,18 నెలల వయస్సులో వారు మొట్టమొదటిసారిగా మాట్లాడిన మాటలను రికార్డు చేశారు. పిల్లలు మొదటి కన్సొనెంట్స్ (ఎ.ఇ.ఐ.ఓ.యు కాకుండా మిగిలినవి) తరువాత ఓవెల్స్ (ఎ.ఇ.ఐ.ఓ.యు లాంటి అక్షరాలు) పలికారని చెప్పారు. దాదాపు 10 భాషలు మాట్లాడేవారిని పరిశీలించాకే వారు ఈ అభిప్రాయానికి వచ్చారు. ఇంగ్లీషు, మొయిరీ, జపనీస్, స్వాహిలీ, ఫ్రెంచి, హిబ్రూ, జర్మనీ భాషల్లో దాదాపుగా ఒకే అర్థం వచ్చే పదాలను బాల్యం తెలిదినాళ్లో దాదాపుగా పిల్లలందరూ ఉచ్చరించారని తెల్పి చెప్పారు.

అర్థవంతమైన పదాలతోనూ, భావాలతోనూ పిల్లలు మాట్లాడతారు తప్ప-పెదాల కదలికతో చేసే ధ్వనులకు సంబంధం లేదని ఇప్పటికీ చోయ్‌స్కీ అనుచరులు వాదిస్తున్నారు. మెదడులో పదానికి, వాక్యానికి ప్రత్యేకమైన అమరిక ఉంటుంది. దాని ప్రకారమే వ్యక్తీకరణ ఉంటుందని అంటున్నారు.

ఎవరేం వాదించినా-పిల్లగే మాత్రం-పెదాల కదలికే అన్నింటికి ఆధారం అని తెల్పిపారేస్తున్నారు.

-పల్లవి